నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 14 మార్చి 2023



గెలుపోటములు సహజమే నిరుత్సాహ పడవద్దు

నవతెలంగాణ -బాలానగర్

గెలుపు ఓటమి సహజమే నిరుత్సాహ పడవద్దని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలో మహబూబ్‌నగర్. రంగారెడ్డి జిల్లాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులకు రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ను సోమవారం లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమేనని తెలిపారు. ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా భవిష్యత్తులో ఉత్సాహంగా ఆడేందుకు పోటీ పడాలన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి 29వ దూజో జిల్లాస్థాయి కరాటే చాంపియన్ షిప్ లో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు అర్బన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్ కే.మోసిన్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో ఫలక్ ఫతాన్, కె. వర్షిణి, మహిధర్ బంగారు పతకాలు, గాయత్రి, మనోవికాస్ రజతం, సుస్వర, కె.రాకేశ్, అభిలాష్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా చీఫ్ సాలంబిన్ ఉమర్, మాస్టర్ ఎస్ కే..మోసిన్ హర్షం వ్యక్తం చేశారు.

సెలువులు లేవు... జీతాల్లేవ్

- నలుగురి జీతం...8 మందికి పంపిణీ చేసిన వైనం
- 12 గంటలు విధుల నిర్వహణ
- సెలువులు లేవు... బీమా వర్తించదు
- నాలుగు నెలలైనా అందని వేతనాలు
- పంచాయితీ సిబ్బందికి క్రమంగా వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి కురుమూర్తి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లాలోమ ఏడు నెలల జీతాలు పెండింగులో ఉన్నాయి. జీతాలు తక్కువ గా ఉన్నా సక్రమంగా అందడం లేదు.వేతనం తప్ప వితర ఆస్తులేవి వీరికి ఉండవు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ,బీసీలే అధికంగా ఉండే పంచాయితీ కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది. వేతనాలు సరిగ్గా అందక . కామారెడ్డి జిల్లా బిబి నగర్‌లో గ్రామపంచాయితీ లోనే ఓ కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల పట్ల పాలకులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ..జిల్లాలో ఆందోళనలు మొదలు పెట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 1693 గ్రామ పంచాయి తీలున్నాయి. వీటిలో సుమారు 8465 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరు మురుగు కాల్వల నిర్వహణ, రోడ్లను శుభ్రం చేయడం, దీపాల మరమత్తులు చేయడం, ట్రాక్టరు డ్రైవర్‌గా చెత్త సేకరణ ఇలా అనేక పనులు చేయాల్సి ఉంది. ఆదాయం లేని గ్రామాలల్లో అయితే ప్రభుత్వ గ్రాంటు కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. రాజాపూర్, బాలానగర్, అడ్డాకుల, మూసాపేట, కోయిల్‌కొండ, తెలకపల్లి వంటి పంచాయితీలకు నిధులు పుష్కలంగా ఉంటాయి. ఇక్కడ వేతనాలు ఇవ్వడానికి పంచాయితీ సెక్రటరీలు, సర్పంచులు నానా ఇబ్బందులు పెడుతున్నారు.పంచాయితీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించాల్సిఉంది. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు తెలిపారు.



నల్గురికి ఇవ్వాల్సిన వేతనం ఏనిమిది మంది కార్మికులకు పంచుతారు. ఎనిమిది మంది చేత పంచాయతీలో పనులు చేయించుకుంటారు. ఎనిమిది గంటలు పనులు చేయాల్సి ఉండగా 12గంటలు పనులు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు.పెండ్లీలు, పేరంటాలైతే పంచాయతీ సెక్రటరీలు, సర్పంచుల ఇండ్లలో సైతం కార్మికుల చేత పనులు చేయించుకుంటున్నారు. అరకొర వేతనాలు అయినా నెలకు క్రమంగా రావడం లేదు. జనవరి నుంచి వేతనాలు లేకుండా విధులు నిర్వహిస్తూ కుటుంబ పోషణ భారంగా మారిన వీరికి వెంటనే వేతనాలు చెల్లించాలని ప్రజాసంఘాల వారు కోరారు.

పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



తక్కువ వేతనంతో పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కేరళ,తమిళనాడు వంటి రాష్ట్రాలలో పంచాయితీ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించారు. వేతనం రూ. 22 వేలు ఇస్తున్నారు. ఇక్కడా కూడా అదే విధానం పాటించాలి.

ఎన్.కురుమూర్తి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఎలా బతకాలి



పిల్లల చదువుల కోసం కనీసం పేన్నులు కూడా కొని ఇవ్వలేకపోతున్నాం. నాలుగు నెలలుగా వేతనాలు లేకుంటే బతికేది ఎలా. గ్రామపంచాయతీ జీతం తప్ప వేరే ఆదాయం లేదు.మాకు అంటూ వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుంది.

సర్దార్, మూసాపేట మహబూబ్‌నగర్

బయట అప్పు పుడుతలేదు



గ్రామపంచాయతీ లో పనులు చేస్తుంటే బయట అప్పు పుట్టడం లేదు. మీకు సరిగ్గా వేతనాలు రావు ఇచ్చిన డబ్బులు ఎలా చెల్లిస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. నెలనెలా వేతనాలు ఇవ్వకపోతే పాల, డబ్బు,విద్యుత్తు, బడి ఫీజులు చెల్లించలేకపోతున్నాం.

లక్ష్మి వేముల, భూత్పూర్ మండలం


పంచాయతీ కార్మికులకు మార్చిలో వేతనాలు చెల్లిస్తాం



నాలుగు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు లేకపోవడం నిజమే.నిధుల కొరత వల్ల జీతాలు చెల్లించలేకపోయాం.ఇదే విషయం ప్రభుత్వానికి నివేదిక పంపాం. ఆదాయం కలిగిన పంచాయతీలలో వేతనాలు ఇస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే వేతనాలు చెల్లిస్తాం.

డీపీఓ మహబూబ్‌నగర్

నాలుగు నెలలుగా వేతనాలు లేవు



మాకు రెండు రెక్కలు తప్ప ఎటువంటి ఆస్తులు లేవు. రెక్క ఆడితేనే డోక్క నిండేది. గ్రామ పంచాయతీలో పనిచేస్తూ సరైన వేతనాలు లేవు. వచ్చే వేతనం కూడా సమయానికి రావడంలేదు.

సాయిలు తాడిపర్తి , భూత్పూర్ మండలం

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

మహబూబ్ నగర్ : మహబూగర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలిపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఇంటర్మీడియట్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై మాట్లాడుతూ ఈ నెల 8న సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయిలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు మహబూబ్ నగర్ జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 16 ప్రైవేట్ కళాశాలల్లో, 16 ప్రభుత్వ కళాశాలల్లో ఏర్పాటు చేశామని ,అన్ని సెంటర్లలో సీసీ కెమెరాలు, ఇతర ఏర్పాట్లను పూర్తి చేశామని,ప్రైవేట్ కళాశాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో మొత్తం 20 వేల 224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని కలెక్టర్ వెల్లడించారు. పరీక్షల నిమిత్తమై రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 040-24601010 లేదా 40- 24655027 నంబర్లతో కంట్రోల్ రూమ్ 24 గంటలు పని చేసే విధంగా ఉంటుందని, ఏప్రిల్ 4 వరకు ఇది పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, డీపీఓ వెంకటేశ్వర్లు ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, పోస్టల్,విద్యుత్, ఇతర సంబం ధిత శాఖల అధికా రులు జిల్లా స్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

మహబూబ్ నగర్ : జడ్చర్ల పట్టణంలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభా చాటి పత కాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆ విద్యార్థులను అభినందించారు. ఈ పోటీల్లో మహమ్మద్ అమాన్ ఖాన్ బ్రౌన్ బెల్ట్ కటాస్ విభాగంలో బంగారు పతకం తో పాటు గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని అల్ నూర్ స్కూల్ విద్యార్థులు సాబేర్ పాషా బంగారు పతకం, రన్నర్ ట్రోఫీ, మారియా వైట్ బెల్ట్ లో బంగారు పతకం, ఆరెంజ్ బెల్టులో షేక్ అర్సలాన్ బంగారు పతకం సాధించినట్లు కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు.

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

మహమ్మదాబాద్: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు రాజేశ్వరమ్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నాయపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టాపనకు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి 30 వేల రూపాయలు... కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిటీ- డయాగ్నస్టిక్ కేంద్రంలో రేడియాలజిస్ట్, రేడియోగ్రఫర్,ల్యాబ్ మేనేజర్ గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వారి దరఖాస్తులను మార్చి 25,సాయంత్రం 5 గంటలలోగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిం టిండెంట్ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఇతర సమాచారం కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, సూపరింటిండెంట్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

బంగారు షాప్ లో ఐటి దాడులు

జడ్చర్ల : పట్టణంలోని వెంకటేశ్వర జువెలరీస్ దుకాణంలో సోమవారం ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జడ్చర్ల పట్టణంలోని వెంకటేశ్వర జువెలరీస్ దుకాణాలలో ఏకకాలంలో అధికారులు ఐటి దాడులు నిర్వహించారు. అధికారుల దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

రోనొ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను ఆపివేయాలి

మహమ్మదాబాద్ : మండల పరిధి లోని దేశాయిపల్లి గ్రామ పరిధిలోని రొనొ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను ఆపాలని సోమవారం మహమ్మదాబాద్ తహసీల్దార్ ఆంజనేయులుకు గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామస్తుల కలసి నిర్మాణ పనులను నిలిపివేయాలని ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ రఘు యాదవ్ మాట్లాడుతూ. ఈ కంపెనీ నిర్మాణం వల్ల మా గ్రామ ప్రజలకు చుట్టుముట్టు ఉన్న పంట పొలాలకు, పశువులకు, ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. గ్రీన్ జోన్ ఉన్న ఏరియాలో ఫార్మ కంపెనీలు ఎలా నిర్మాణం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం అనుమతులు ఉంటే రెడ్ జోన్ ఏరియాలో ఫార్మా కంపెనీలు నిర్మించాలని అన్నారు. ఈ నిర్మాణం పనులను నిలిపివేయకుంటే పెద్ద మొత్తంలో గ్రామస్తులం ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి పాషా,నర్సింలు, కృష్ణయ్య, నాగరాజు, వెంకటేష్, అంజిలయ్య, వెంకటయ్య, చెన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతం



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. చిన్న పోలింగ్ కేంద్రాలైన బందోబస్తు బలంగా ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లా కిల ఘనపూర్ లో 11 మంది ఓటర్లు ఉండగా 25 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు మందకోడిగా సాగిన పోలింగ్ 12 తర్వాత ఓటర్లు అత్యధికంగా వచ్చారు. మహబూబ్‌నగర్లో 87.75శాతం, వనపర్తి లో 93.48 శాతం గద్వాలలో 97.15, నారాయణ పేటలో 93.92 శాతం నాగర్ కర్నూల్ జిల్లా 93.96 శాతం పోలింగ్ నమోదైయిందని అధికారులు తెలిపారు. మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలోని 1822 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 14 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 1712 మంది ఓటర్లు 93.96 శాతం పోలింగ్ జరిగినట్లు తెలియజేసారు. ఇందులో పురుషులు 1105 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 607 మంది మహిళ ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. అనంతరం నాగర్ కర్నూల్ లోని పోలింగ్ కేంద్రం సంఖ్య 26 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలకపల్లి లోని జడ్పి హైస్కూలు పోలింగ్ కేంద్రం సంఖ్య 25, అచ్చంపేట లోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం సంఖ్య 17 లలో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీలించారు.

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం ముగిసినట్లు ఎన్నికలలో 87.75 శాతం పోలింగ్ నమోదు-జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ వెల్లడి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైందని, జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగలేదన్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 64.32 శాతం పోలింగ్ నమోదు కాగా,సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 87.75 శాతం పోలింగ్ నమోదయిందని ఆయన వెల్లడించారు. కాగా సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఉదయం 9 .30 గంటలకు జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మోడరన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అప్పటివరకు జరిగిన పోలింగ్ శాతాన్ని పి ఓ ద్వారా అడిగి తెలుసుకున్నార

గండీడ్ : మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ సరళిని ఎమ్మార్వో జ్యోతి,ఎంపీడీవో రూపేందర్ రెడ్డి పరిశీలించారు.ఇందులో 97శాతం



పోలింగ్ నమోదైనట్లు పోలింగ్ అధికారులు తెలిపారు.

బాలానగర్ : బాలానగర్ ఉమ్మడి మండలంలో 31 ఓట్లు ఉండగా కేవలం 26 ఓట్లు పోలైనట్లు మండల తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికలు నిర్వహించినప్పటికీ కొంతమంది గైర్హాజరు కావడంతో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కృష్ణారావు, రాజాపూర్ తహసీల్దార్ రామ్ భాయ్ .జడ్చర్ల రూరల్ సిఐ జంబులప్ప .బాలానగర్ ఎస్సై జయప్రసాద్ పర్యవేక్షణలో ఉన్నారు.



జీపీ కార్మికుల నిరసన

- కలెక్టర్ కార్యాలయం ముందు వంటావార్పు తో నిరసన



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మూసాపేట మండల కమిటీ ఆధ్వర్యంలో4,5,6నెలల బకాయి జీతాలు చెల్లించాలని . అందరికీ 10 లక్షల బీమా వర్తింపచేస్తూ తపాలా బీమాకు డబ్బులు చెల్లించాలని. అందరికీ హెల్త్ కార్డులు ,ఇస్సారం కార్డులు, గుర్తింపు కార్డులు చేయించాలని డిమాండ్ చేస్తూ మూసాపేట తాసిల్దార్ కార్యాలయం ముందు. ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. .ఎంపీడీఓ స్వరూప ,సరోజ ,మంజులకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామం పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, బాల నరసింహ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, అరుణా, చంద్రకళ హనుమంతు, బాలరాజు, వెంకటయ్య కురుమమ్మ లక్ష్మి సాయిలు, శాంతయ్య, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఎంపీడీవో ఆఫీస్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా మూసాపేట గ్రామంలో జీతాలు చెల్లించాలని. వేధింపులు ఆపాలని. అందరికీ డ్రస్సులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేశారు.

మహబూబ్ నగర్ : జిల్లాలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు రావడంతో జీతాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా వంటావార్పు రోడ్డుపైన భోజనాలు సోమవారం రోజు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1269 గ్రామపంచాయతీలో 45 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ తరగతుల వారు అత్యధికంగా పనిచేస్తున్నారని తెలిపారు. నాలుగు నుంచి ఆరు నెలల జీతాల బకాయి వల్ల కార్మికుల పెద్ద ఆందోళన చెందుతున్నారని కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందన్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నారాయణ మైబు నాగయ్య రవి సాగర్ వెంకటయ్య, నరసింహులు ,ఆంజనేయులు వేణు యాదయ్య పిట్ల శ్రీనివాసులు ఆంజనేయులు గౌడ్ నాగేష్ వెంకటమ్మ వెంకటయ్య బాల నరసింహులు బాలరాజు, ఆంజనేయులు, సల్మాన్ బోయిన్పల్లి వెంకటయ్య ,బాలయ్య ,మన్నెమ్మ ,బాలకృష్ణ ,మాల వెంకటయ్య చిన్న ఆశన్న, పాల్గొన్నారు.

నీటి సమస్యలు ఉండకూడదు :ఎమ్మెల్యే

జడ్చర్ల : రానున్న ఎండాకాలంలో నియోజకవర్గంలో నీటి సమస్యలు తలెత్తకూడదని అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అధికారుల ఆదేశించారు. సోమవారం జడ్చర్ల పట్టణంలో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఆరబ్ల్యూఎస్ మున్సిపాలిటీ అధికారులతో అనే రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామానికి గాని జడ్చర్ల మున్సిపాలిటీ గాని నేటి సమస్యలు రాకూడదని అందుకు కావలసిన ఏర్పాట్లు అన్నీ చేయాలని ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. జడ్చర్ల పట్టణంలో మాత్రమే లక్ష మందికి పైగా జనాభా ఉన్నారని అధికారికంగా కేవలం 40,000 జనాభా మాత్రమే లెక్కలు ఉన్నాయని అందరికీ వసతులు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జడ్చర్ల పట్టణానికి 12 ఎంఎల్డి ల నీటి అవసరం ఉందని కానీ 9 ఎల్డిలు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీకి కొత్తగా మాడ్రన్ దోబీ ఘాట్ దాదాపు రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, అలాగే మాడ్రన్ స్మశాన వాటిక నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక రామ్మోహన్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాదిమి శివకుమార్ కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి నందకిషోర్ గౌడ్ రమేష్ లతా, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమ్మద్,ఈ ఈ విజయభాస్కర్ రెడ్డి పుల్లారెడ్డి డి ఈ రవిచంద్ర పాల్గొన్నారు.

అక్టోబరులో భారీ బహిరంగ సభ : మంత్రి

వనపర్తి : అక్టోబరులో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్య కర్తలు, అభిమానులతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 14న 125 అడుగుల డాక్టర్ బీఆర్ అం బేద్కర్ భారీ విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 17న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచిం చారు. ఏప్రిల్ 30న నూతన సచివాలయం ప్రారంభోత్సవం ఉంటుం దన్నారు. 75 రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. వివిధ రకాల అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, నేతలు, పార్టీ వివిధ స్థాయిల అ ధ్యక్షులు,రైతుబంధు సమితుల అధ్యక్షులు నాలుగు రోజుల పాటు కార్యాచరణ రూపొందించుకుని కంటివెలుగు శిబిరాలలో వసతుల కల్పనకు తోడ్పాటునివ్వాలని సూచించారు. అన్ని మండలాలలో ఆత్మీయ సమ్మేళనాలను ఏప్రిల్ రెండో వారంలోపు పూర్తి చేసుకోవాలన్నారు.

సాయిబాబా సన్నిధిలో మంత్రులు



షిరిడీలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి బాబాను రాష్ట్ర మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,వి .శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలతో కలిసి సందర్శించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



వనపర్తి రూరల్ : మహబూబ్నగర్- రంగారెడ్డి- హైద రాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రక్షిత కే మూర్తి జిల్లా కేంద్రంలోని, కొత్తకోటలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సోమవారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 80 మంది పోలీస్ సిబ్బందితో విధులు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు : ఏఐఎస్ఎఫ్



వనపర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించాయని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి గోకం వంశీ విమర్శించారు. మంగళవారం వనపర్తి రాజీవ్ చౌక్ లో విద్య అమలు పట్ల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ నిధులు విడుదల చేయడం లేదన్నారు. ఫీజు నియంత్రణ చట్టం పటిష్టంగా అమలు చేయటం లేదని విమర్శించారు.విద్య హక్కు చట్టాన్ని పట్టించు కోవటం లేదన్నారు. కేజీ టు పీజీ విద్య మాటలకే పరిమితం అన్నారు. ప్రాథమిక పాఠశాలను మూసివేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల భర్తీలో నిర్ల క్ష్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్నారని విమర్శించారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయడం లేదన్నారు. విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నామమాత్రపు కేటాయింపులు సరికాదన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరిస్తున్నదని, భగవద్గీత శ్లోకాలను పాఠ్యాంశాలలో చేర్చటం లౌకిక తత్వానికి విరుద్ధమని, ఉపసంహరి ంచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పవన్, మధు, ఓం, ఉపేందర్, వంశీ, మహేందర్, భాను సాగర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదినం



కొత్తకోట : మండలంలోని భూత్పూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు.. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకా ంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా రైతులకు, విద్యార్థులకు, కంటి వెలుగులో పాల్గొన్న అధికారులకు, పండ్లు, స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక ,సీడీసీ చైర్మన్ చెన్నకేశ వరెడ్డి ,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొండారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు వాసుదేవా రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అల్లా భాష ,అయ్యన్న ,సర్పంచ్ నరసింగమ్మ ,మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి, గ్రామస్తులు,మహిళలు , యువకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 8 మంది ఫిర్యాదుదారులు వచ్చారు . జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు . ఈ ప్రజావాణికి 6 భూ సంబంధిత, 2 భార్యాభర్తల మధ్య గొడవలకు సంబంధించి ఫిర్యాదులు అందాయని తెలిపారు.

కిన్నెర మొగులయ్యకు సన్మానం



కొత్తకోట : కృషి ఉంటే మనుషులు ఋషులవుతారనే పదానికి నిదర్శనంగా నిలిచిన కిన్నెర మొగులయ్యను హైదరా బాద్ లో కలిసిన సంద ర్భంలో పామాపురం గ్రామానికి చెందిన వారణాసి సుధాకర్‌చారి సన్మాని ంచారు. ఈ సందర్భంగా వార ణాసి సుధాకర్ చారి మాట్లాడుతూ 12 మెట్ల అరుదైన కిన్నెర వాయింపులో మెలుకువలు సాధించి భీమ్లానాయక్ సినిమా లో టైటిల్ సాంగ్ పాడి దేశవ్యాప్తంగా అందరి మన్ననలు అందుకున్న మొగు లయ్యను కలవడం ఎంతో ఆనందం కలిగించిందని సంతోషాన్ని వ్యక్తం చేశా రు. భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డు అందుకోవడం ఆయన స్ఫూర్తికి నిదర్శనమని ఆయన సేవలను కొనియాడారు. కళలను ఆదరిస్తూ, కళాకారులను గౌరవిస్తూ.. సంప్రదాయ కళారూపాలను భవిష్యత్ తరాలకి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

సీసీరోడ్‌కు భూమిపూజ



కొత్తకోట : మండలంలోని ఈదులబావి తండాలో సీసీ రోడ్ నిర్మాణ పనులకు సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సోమవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ సీఎం కేసీఆర్ చొరవతో తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్ప డ్డాయని అన్నారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలోముందుకు సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో తండాలో తాగునీరు, డ్రైనేజీలు, సీసీ రోడ్ల తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తండాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్థలం ఉండి ఇండ్లు కట్టుకోలేని కుటుంబాలకు రూ.3లక్షల పథకాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర దొంగల పట్టివేత, రిమాండ్

పెబ్బేరు : మండలకేంద్రంలో మొబైల్ ఫోన్ దొంగతనం చేసిన అంతర్రాష్ట్ర దొంగలను పెబ్బేరు పోలీసులు పట్టుకొని సోమవారం రిమాండ్ తరలించినట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మిడ్జిల్‌కు చెందిన కమ్మరి శేఖర్ అనే వ్యక్తి పెబ్బేరు సంతకు శనివారం వచ్చాడు. ఆయన ఫోను దొంగతనం చేయడంతో ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం పెబ్బేర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపకు చెందిన పడిగా రాజేష్, మేకల కళ్యాణ్, పడిగే ప్రవీణ్ మరో ఇద్దరు బాల నేరస్తులు ముఠాగా ఏర్పడి కారులో తిరుగుతూ పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్టు పోలీసులు తెలిపారు, వీరికి గతంలో గంజాయి పలు దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకొని కారును సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు, పట్టుబడిన పడిగే రాజేష్ ,మేకల కళ్యాణ్ ,పడిగే ప్రవీణ్‌లను సోమవారం వనపర్తి కోర్టులో హాజరు పరిచినట్లు తెలి పారు, ఇద్దరు బాలనేరస్తులను స్టేట్‌హోంకు తరలించినట్లు వివరించారు.

పోలింగ్ ప్రశాంతం

- జిల్లాలో 93.48 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీలు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో మహబూబ్ నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్ని కల పోలింగ్ 93.48 శాతం నమోదయ్యిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆశిష్ సంగ్వాన్ ప్రకటించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సర ళి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. జిల్లా కేంద్రం లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రక్షిత కే. మూర్తి పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటలకు 25.69 శాతం పోలింగ్ నమో దైంది. మధ్యాహ్నం 12 గంటలకు 52.58 శాతం, రెండు గంటలకు 76.85 శాతం, సాయంత్రం నాలుగు గంటలకు 93.48 శాతం ఓటింగ్ నమోదయ్యింది. సాయంత్రం 4గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగిసింది. వనపర్తి జిల్లాలోని ఏడు పోలింగ్ కేంద్రాల్లో ఘనపూర్ 28వ పోలింగ్ కేంద్రంలో 11 మంది ఓటర్లకు గానూ 100 శాతం ఓటింగ్ నమోదైంది. వనపర్తిలో 29 పోలింగ్ కేంద్రం పరిధిలో 475 మందికి గానూ 444 మంది ఓటు వేయడంతో 93.47 శాతం నమోదైంది. వనపర్తి 29/ఎ పోలింగ్ కేంద్రంలో 523 మంది ఓటర్లకు గానూ 486 ఓటర్లు ఓటు వేయగా 92.93 శాతం నమోదైంది. పెబ్బేరు 30వ పోలింగ్ కేంద్రంలో 67 మంది ఓటర్లకు గానూ 63 మంది తమ ఓటును వినియోగించుకోగా 94.03 శాతం పోలింగ్ నమోదైంది. ఆత్మకూరు పోలింగ్ స్టేషన్ పరిధిలో 92 మంది ఓట ర్లుండగా 85 మంది తమోటును వినియోగించుకోవడంతో 92.39 శాతం పోలింగ్ నమోదైంది. కొత్తకోట పోలింగ్ స్టేషన్ పరిధిలో 106 మంది ఓటర్లు ఉండగా 105 మంది ఓటును వినియోగించుకోవడంతో 99,06 శాతం పోలింగ్ నమోదైంది. వీపనగండ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో 61 మంది ఓటర్లుండగా 54 మంది ఓటును వినియోగించు కోవడంతో 88.52 శాతం నమోదైంది. జిల్లా పరిధిలో మొ త్తం 1335 మంది ఓటర్లకు గానూ 795 మంది పురు షులు, 453 మంది మహిళలతో కలిపి 1248 మంది ఓటిం గ్‌లో పాల్గొడంతో 93.48 శాతం పోలింగ్ నమోదైంది.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

వనపర్తి జిల్లాలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఉమ్మడి జిల్లాలో అక్కడక్కడ కొందరు అనర్హులు తమ ఓటు హక్కును వినియోగి ంచుకున్నారని సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. వనపర్తి జిల్లా పరిధిలోని కొందరు బోగల్ ఓటర్లుంటే జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలు పసిగట్టి ఎన్నికల ఓటరు జాబితా నుంచి తొలగించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ఎవరూ అనర్హులు ఓటు వేయకుండా ఆయా సంఘాల ఎన్నికల ఏజెంట్లు పకడ్బందీగా పర్యవేక్షించడంతో ఇతరులు ఓటింగ్ వేయకుండా అడ్డుకోగలిగారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓటర్లకు అవసరమైన స్లిప్పులను అందజేస్తూ అవగాహన కల్పించారు. ఎక్కడా బోగస్ ఓట్లు పోలుకాకుండా, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ఇటు సంఘాల నాయకులు, అటు ఎన్నికల అధికారులు, పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. దీంతో జిల్లాలో ఎన్నికల సరళి ప్రశాంతంగా ముగిసింది. ఈ ఎన్నికల ప్రక్రియను అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో పద్మావతి, వనపర్తి తాహశీల్దార్ రాజేం దర్ గౌడ్, ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో తాహశీల్దార్లు, ఎస్‌ఐలు,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ఏర్పా



టు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 31 నందు 92 ఓటర్లకు గాను 85 మంది ఓటు వేసినట్లు పోలింగ్ అధికారి తెలిపారు.అందులో పురుషులు 47, మహిళలు 38, మొత్తం 85 మంది ఓటు హక్కును వినియోగించు కున్నట్లు తెలిపారు. ఓటింగ్ శాతం 92. 39 శాతంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సింధుజ, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సైన్స్ రూంను కొత్తకోట, మదన తంతంతంతంతంతంతపురం మండలాలకు సంబంధించి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయా మండలాలకు సంబంధించి 106 ఓట్లు ఉండగా 105 ఓట్లు పోల య్యాయి. పోలింగ్ కేంద్రాన్ని వనపర్తి ఎస్పీ రక్షిత మూర్తి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేషవ రెడ్డి, తపస్ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావులు పరిశీలించారు.

ఎల్‌ఓసీ అందజేత



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పదో వార్డుకు చెందిన ఎంఏ ముజామింకి రూ.16,000, ఎనిమిదో వార్డుకు చెందిన కే. శ్వేతకి రూ. 60 వేల చెక్కులను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజే శారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు.. ఈ చెక్కులను అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, కౌన్సిలర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్వేన్‌లో మహిళ గ్రామసభ

కొత్తకోట : కొత్తకోట మండలంలోని నిర్వేన్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మహిళలతో చర్చించారు.18ఏళ్లు పూర్తయిన ఆడపిల్లలకు పెళ్లి చేయాలని అన్నారు. ఆడపిల్లలను చిన్నచూపు చూడకుండా అమ్మాయిని చదివించే విధంగా చూ డాలని మాట్లాడారు. గ్రామంలో యువత మద్యపానం, తప్పుదారిన వెళ్లకు ండా తగు చర్యలు తీసుకోవడంపై చర్చించారు.గ్రామంలో ఆడవారికి గౌర వం కలిపించే విధంగా అందరూ మరుగుదొడ్లు కట్టుకొని ఉపయోగించుకునే విధంగా గ్రామస్తుల్లో చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వర రెడ్డి ,అంగన్వాడీ టీచర్ అరుణ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు మజ్జిగ పంపిణీ

వనపర్తి : వేసవికాలం ప్రారంభంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున టీఎస్ఆర్టీసీ వనపర్తి డిపో ఉద్యోగులకు ఎండీ ఆదేశాల మేరకు..వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం కార్మికు లకు మజ్జిగ పంపిణీ చేశారు. ఇకపై ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు వనపర్తి బస్టాండ్‌లోని హైదరాబాద్ ప్లాట్ఫారం వద్ద చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కండక్టర్, డ్రైవర్ ఉద్యోగులు వినియోగించు కోవాలని డిపో మేనేజర్ కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్ర మౌళి, కార్మికులు పాల్గొన్నారు.

సత్యసాయిబాబా ఆలయంలో పూజలు

వనపర్తి రూరల్ : భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి జన్మదిన వేడుకల్లో భాగంగా 100 మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేయాలని సంకల్పంతో వనపర్తి జిల్లాలో సత్యసాయి బాబా మందిరంలో సోమవారం 57వ రుద్రాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ జిల్లా అధ్యక్షులు యాదగిరిరావు, బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలు జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నట్లు సత్య సాయి సేవ సమితి కన్వీనర్ రమేష్ రెడ్డి తెలిపారు.

మార్చి చివరినాటికి పనులు పూర్తి చేయాలి : కలెక్టర్



నవ తెలంగాణ - వనపర్తి

మార్చి చివరి నాటికి మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలలోని పనులు పూర్తి చేయా లని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికా రులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం ఐడీ ఓసీలో కలెక్టర్ ఛాం బర్‌లో మన ఊరు- మనబడి కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 56 పాఠశాలలలో సిసి రోడ్ పనులు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్ లెవెల్, టాయిలెట్స్ పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. పూర్తయిన పాఠశాలలో పెయింటింగ్ పనులు 20 లోపు పూర్తి చేయాలన్నారు. పెండింగ్ పనులు ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో రవీందర్, డీఆర్‌డీఏ, నర్సింహులు, పీఆర్ ఈఈ మల్లయ్య ఇంజనీర్లు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

రాష్టస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట : ఈ నెల 12న జడ్చర్ల పట్టణంలోని గౌడ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలు వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ పోటీలకు కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్‌వారియర్స్ షోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు హాజరై ప్రతిభ కనబర్చారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు బంగారు, వెండి పథకాలు ఓవరాల్, గ్రాండ్ చాంపియన్షిప్ సాధించినట్లు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. బాలికల కటాస్ విభాగాల్లో అండర్ - 06 విభాగంలో బీ. హర్షిని బంగారు పతకం, అండర్ -13 విభాగంలో మేఘన బంగారు పతకం, రాజేశ్వరి వెండి పతకం, బాలుర కటాస్ విభాగంలో అండర్ 09 సంవత్సరాల విభాగంలో బీ. సుశాంత్, కార్తికేయ, సృజన్, తేజ్ వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. కుమ్మితే విభాగంలో అండర్- 07 విభాగంలో ఎం. ప్రవీణ్ యాదవ్ బంగారు పతకం, బన్నీ వెండి పతకం, అండర్ -10 బాలికల విభాగంలో భార్గవి బంగారు పతకం, అండర్ -10 విభాగంలో విజయ్‌కుమార్ బంగారు పతకం, సుశాంత్ వెండి ప థకం, అండర్-13 విభాగంలో సాత్విక్ గౌడ్, భాను ప్రకాష్ యాదవ్ వెండి పథకాలు సాధించినట్లు తెలిపారు. ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కూడా సాధించారని తెలిపారు. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా వాక్ బోర్డ్ చైర్మన్ జహంగీర్ పాషా చేతుల మీదుగా పతకాలు అందజేశారు.విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన మాస్టర్లను ప్రత్యేకంగా శాలువా, మెమెెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు సీనియర్ కరాటే మాస్టర్ డిప్యూటీ ఫౌండర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, ఇంతియాజ్, సుమా, జహంగీర్, మంజునాథ్, శ్రీనివాసులు, కురుమూర్తి ,శివరాజ్, అంజిలు విద్యార్థులను అభినందించారు.

పాతబస్టాండ్ ఓపెన్ చేయాలి : ఐక్యవేదిక అధ్యక్షుడు



వనపర్తి రూరల్ : గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు పాత బస్టాండ్‌ను ఓపెన్ చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రం లోని బస్ డిపో ముం దు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు , నాయకులు మాట్లా డుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఐక్యవేదిక పని చేస్తున్నదని అన్నారు. అందులో భాగంగానే పాత బస్టాండ్‌ను తిరిగి ఓపెన్ చేయాలని గతంలో ధర్నాలు రాస్తారో కోలు చేపట్టినట్లు వివరించారు. గతంలో చేప ట్టిన ఆందోళనలకు మంత్రి స్పందించి మున్సి పల్ చైర్మన్‌ని పంపి అతి త్వరలోనే పాత బస్టాండ్ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొ న్నారు. ప్రస్తుతం అక్కడ కొన్ని పేదల షాపులు మాత్రమే తొలగించిచైనా బజార్‌ను మాత్రం అలాగే ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అది తొలగిస్తేనే బస్సుల రాకపోకలకు అనుకూలంగా ఉంటుం ద న్నా రు.పేదల షాపులు తొలగించడంతో వారి జీవనో పా ధి కరువైందని వాపోయారు.స్పందించిన డిపో మేనేజర్ ఫోన్లో మాట్లాడుతూ మంగ ళవారం మహబూబ్నగర్ లో మీటింగ్ ఉందని ఆ మీటింగ్‌లో మాట్లాడి నెల రో జుల లోపల చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం డీఎంకు వినతి ప త్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాష్ట్ర కొకన్వీనర్ బొల్లి ఆడడం రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి , యుగంధర్ రెడ్డి , ఎం. రాములు, గోపాలకృష్ణ , సీపీఐ రమేష్ , బొడ్డుపల్లి సతీష్, నందిమల్ల బాల రాజు , సూర్య నాయక్, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

బాలుడిపై వీధి కుక్క దాడి



అచ్చంపేట రూరల్ : వీధి క్క దాడిలో 5 సంవత్సరాల బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన అచ్చంపేట మండలం, పుల్జాల గ్రామంలో సోమవారం చేసుకున్నది. వివరాలల్లోకి వెళ్తే బల్మూర్ మండలం గోదల్ గ్రామానికి చెందిన అనిరుద్ధ్ 5 సంవత్సరాలు. యువకుడు తన తల్లితో కలిసి అమ్మమ్మ ఊరైన అచ్చంపేట మండలం, పుల్జాల గ్రామానికి వెళ్లాడు.ఇంటి ముందు ఉన్న వీధి కుక్క అనిరుద్ధ్‌పై ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. చుట్టుప్రక్కల వారు గమనించి వెంటనే కుక్కను తరిమేసి అనిరుద్ధ్‌ని కాపాడారు. తృటిలో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. బాలుడిని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

మానసిక ఒత్తిడికి గురైతే 14416 టోల్ ఫ్రీ నెంబరు

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎవరైనా మానసిక ఒత్తిడికి గురైతే 14416 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి మానసిక వైద్య నిపుణులతో సలహాలు సూచనలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా ప్రశాంత మనస్తత్వం తో పరీక్షలకు వెళ్లాలని సూచించారు. ఆత్మస్థైర్యం, తనపై తనకు నమ్మకం కలిగి ఉండి ధైర్యంగా వెళ్లి పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలియజేసారు. అయినప్పటికిని విద్యార్థులు ఒకవేళ మానసిక ఒత్తిడి, ఓటమి భయం, జ్ఞాపక శక్తి సమస్యలు, భయాందోళన వంటి సనస్యలు ఉంటే మానసిక వైద్య నిపుణుల ద్వార సలహాలు సూచనలు ఇచ్చేవిధంగా టోల్ ఫ్రీ 14416 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందు వల్ల ఎవరైనా మానసిక ఒత్తిడికి గురి అవుతున్న వారు ఈ టోల్ ఫ్రీ ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎస్పీ ప్రజావాణిలో 03 ఫిర్యాదులు

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 03 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలో విద్యార్థులు ప్రతిభ

కందనూలు : ఈనెల 10, 11, 12 వ తేదీల్లో కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లా అజ్జరాకాడు లోని మహాత్మా గాంధీ అథ్లెటిక్స్ ప్రధాన స్టేడియంలో 18వ యూత్ జాతీయ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులను రెండు బంగారు పతకాలు సాధించారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం విజేందర్ యాదవ్ డాక్టర్ సొలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణకు 18 సంవత్సరాల బాలికల విభాగంలో 1000 మీటర్ల స్ప్రింట్స్ మేడలెయ్ 1) చుక్క శైలజ 2) మాల శృతి 3) సాయి సంగీత 4) సింధు లు బంగారు పతకం సాధించారని తెలిపారు. ఆ నలుగురిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన చుక్క శైలజ, మాల శృతి ఉన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తెచ్చిన క్రీడాకామణిలను మరియు కోచ్ పరశురాం ను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సొలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి, బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరుశరాం, అంజయ్య, కొర్ర రాములు సభ్యులు: శివ,శ్రీకాంత్ శేఖర్ హైమావతి,విష్ణు క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, అభినందనలు తెలిపారు.

రాళ్లు తొలగింపు

కోడేరు : మండల కేంద్రంలోని కోడేరు శివారులో గల పసుపులకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల ప్రమాద భరితంగా ఉన్న రాళ్లను సోమవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం పొలం యజమానులను ఒప్పించి తన సొంత ఖర్చులతో జెసీబీ సహాయంతో రాళ్లను తొలగించారు. పసుపు లకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల రాళ్లపై ద్విచక్ర వాహన దారులు పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ప్రయాణికుల ఇబ్బందులను తొలగించేందుకు కృషిచేసిన గ్రామ అధ్యక్షుడు శ్రీశైలంను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి అభినందించారు. తొందర్లోనే ప్రమాద భరితంగా ఉన్న మలుపుల దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. దీంతో పలువురు గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ శేఖర్, కృష్ణ , యాపచెట్టు లాలు, యూత్ అధ్యక్షులు మిద్దె రాజు, బాల నాగయ్య పాల్గొన్నారు

ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

అచ్చంపేట రూరల్ : భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని బీఆర్ఎస్ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు పులి జాల రమేష్ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణములోని పెరిక భవన్‌లో బిఆర్ఎస్ అచ్చంపేట పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్ ఆధ్వర్య ంలో భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు లావణ్య వెంకటేష్, మను పటేల్, రాష్ట్ర యువజన నాయకులు కుంభం ప్రవీణ్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు కొర్ర వంశి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

తెలకపల్లి : గ్రామాల అభివృద్ధి ప్రదాత నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అని సర్పంచ్ శైలజ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సహకారంతో మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి కృషితో 55 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దూరు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఎన్నో రకాల సదుపాయాలు అందించారని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమలను అందించిందని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి, మాజీ జెడ్పిటిసి ఈదుల నరేందర్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లింగమయ్య, ఉప సర్పంచ్ చంద్రయ్య, గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు

విశ్వ వేదికపై తెలుగు వెలుగు

కందనూలు : విశ్వ వేదికపై తెలుగు సాహిత్యం,భారతీయ సంగీతం కలగలపి నాటు నాటు గా ప్రపంచంతో నాట్యం చేయించి ప్రతి భారతీయుడి గుండె గర్వపడేలా ఆర్ ఆర్ ఆర్ మూవీ నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలవడం ఓ అద్భుత మని శ్రీ కళావేదిక హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా శ్రీ శ్రీ కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి ఫిజిక్స్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మన సృజనాత్మకత, మేధస్సు ఏమాత్రం తగ్గకుండా ప్రపంచానికి పోటీ ఇచ్చేలా దిగ్గజ దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ ఆర్ ఆర్ మూవీ నుంచి కీరవాణి మరియు చంద్రబోస్ లు ఆస్కార్ గెలవడం తెలుగు సాహిత్యపు స్ఫూర్తి అందించిన కళాత్మక వెలుగని, భవిష్యత్తులో భారతీయ సినిమా విశ్వ వేదికలపై మన జాతీయ జెండా ఎగిరేలా ఎన్నో అద్భుతాలు సృష్టించాలని అన్నారు.హర్షం వ్యక్తం చేసిన వారిలో ఫిజిక్స్ అరుణ్ కుమార్, ప్రతాప్ కౌటిళ్యా,లక్ష్మణాచారి సునీత,శివ,రాజు, కార్తీక్ తదితరులు వున్నారు.

వైభవంగా బీరప్పబోనాలు

తెలకపల్లి : మండల కేంద్రంలోని కురువ యాదవుల ఆరాధ్య దైవం బీరప్ప లింగమయ్య ల, సొంటె వంశీల బోనాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం బీరప్ప లింగమయ్య లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపటం వేసి బండారు వేసుకొని బీరప్ప సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ యాదవులు , వారి బంధువులు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

అట్టడుగు జాతి పరిమళం "కవయిత్రి మొల్ల"

బిజినపల్లి : ఐదు వందల సంవత్సరాల క్రితం అట్టడుగు నిమ్న జాతిలో పుట్టి రామాయణాని రచించిన కుమ్మరి మొల్ల కవయిత్రిగా పరిమళించిందని ఎంపీటీసీల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ కొనియాడారు. మండల కేంద్రంలోని కవయిత్రి మొల్ల విగ్రహానికి ఆమె జయంతి పురస్కరించుకొని సోమవారం కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్కొండ రఘుబాబుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. ఉన్నత కుటుంబాల ఆడపిల్లలకే చదువుకునే అవకాశం లేని కాలంలోనే కుమ్మర కులంలో పుట్టిన కవయిత్రి మొల్ల కుండలు చేసే చేతులతో సామాన్యులకు సైతం అర్థమయ్యే సరళమైన భాషలో రామాయాణాని సంక్షిప్తంగా వ్రాసిందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం పులేందర్ రెడ్డి, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజీ, ఎంమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కరిగళ దశరథం, కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు మాడ్గుల స్వామి, బత్తుల వెంకటేష్, కంపిండ్ల లక్ష్మయ్య, అంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్





నవ తెలంగాణ -కందనూలు

మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ వెల్లడించారు. జిల్లాలోని 1822 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 14 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 1712 మంది ఓటర్లు 93.96 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు. ఇందులో పురుషులు 1105 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 607 మంది మహిళ ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. అత్యధికంగా తెలకపల్లి పోలింగ్ కేంద్రంలో 97.30 ఓటు శాతం నమోదు కాగా అత్యల్పంగా కోడెరు పోలింగ్ స్టేషన్లో 77.78 శాతం నమోదు అయింది. ఉదయాన్నే సి.సి కెమెరాల ద్వారా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభం అయ్యాయా లేదా అని పరిశీలించి న కలెక్టర్ అనంతరం నాగర్ కర్నూల్ లోని పోలింగ్ కేంద్రం సంఖ్య 26 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెలకపల్లి లోని జడ్పి హైస్కూలు పోలింగ్ కేంద్రం సంఖ్య 25, అచ్చంపేట లోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం సంఖ్య 17 లలో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏమైనా ఛాలెంజింగ్ ఓట్లు నమోదు అయ్యాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి అయినందున బ్యాలెట్ బాక్సులను ఎస్కార్ట్ సహాయంతో హైదరాబాద్ లోని రిసెప్షన్ సెంటరుకు భద్రంగా చేర వేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

తిమ్మాజిపేట : తిమ్మాజీపేట మండల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండకేంద్రలో ప్రాథమిక పాఠశాలలో అధికారులు 24వ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 14 మంది ఓటర్లు ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను పోలింగ్ కేంద్రం గోడకు వేశారు. పోలింగ్ అధికారులు ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్సులను ఓపెన్ చేశారు. ఉ 8 గంటల 10 నిమిషాల ప్రాంతంలో మొదట తిమ్మాజిపేటకు చెందిన మహిళ ఉపాధ్యాయురాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు 10 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోగా మూడున్నర గంటల వరకు 13 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఏర్పాట్లను ఇన్చార్జి తహసీల్దార్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షించారు. పోలింగ్ సందర్భంగా వీడియో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రా నాగర్ కర్నూల్ ఆర్డిఓ నాగ లక్ష్మి పరిశీలించారు. తిమ్మాజిపేట లోని ప్రధాన రహదారిపై టిఎస్ యుటిఎస్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్ పిఆర్టియు మండల అధ్యక్షులు రమేష్, తమ అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ బందోబస్తు మధ్యన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

తెలకపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని తహసీల్దార్ కొమ్ము తబితారాణి తెలిపారు ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ,జాయింట్ కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవో నాగలక్ష్మి లు సందర్శించినట్లు వారు తెలిపారు. మొత్తం మండలంలో74 ఓట్లు ఉండగా 72 ఓట్లు పోలైనట్లు వారు తెలిపారు ఇందులో 54 మంది పురుష ఉపాధ్యాయులు, 18 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వారు తెలిపారు అందరి సహకారంతో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కు సహకరించిన అన్ని శాఖల అధికారులకు,సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

వంగూరు : ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా వంగూరు మండల కేంద్రంలో 91 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల ప్రత్యేక అధికారి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 21 మంది అభ్యర్థులు పోటీ చేశారని తెలిపారు. 51 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓట్లు వినియోగించుకోవలసి ఉండగా 42 మంది వినియోగించుకోవడం జరిగిందన్నారు. 91 శాతం పోలైనట్లు వారు తెలిపారు.

అచ్చంపేట రూరల్ : మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని సోమవారం అచ్చంపేట లోని జడ్పి బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంను జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ ఎస్. మోతీలాల్ విడి విడిగా సందర్శించి అక్కడ వున్న ఎన్నికల అధికారులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ పాండు నాయక్, తహశీల్దార్ జే. కృష్ణయ్య, డిఎల్‌పిఓ కే. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలి

తాడూర్ : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుంచి ఎండబెట్ల నాగర్కర్నూల్ లకు వెళ్లే రోడ్డులో ఇటీవల రోడ్డు మరమ్మతులు చేపట్టారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టకుండా రోడ్డు తవ్వకాలను ప్రారంభించారు. వాహనదారులు యధావిధిగా రోడ్డు ఉందని చెప్పి రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు వాపోతున్నారు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని సంబంధిత అధికారులకు వాహనదారులు మండల ప్రజలు కోరారు.

సారా పట్టివేత బైకు సిజ్

పెంట్లవెల్లి : మండల పరిధిలోని జటప్రోలు గ్రామ సమీపంలో సారా పట్టుకున్న అబ్కారీ ఎస్సై శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి సారా తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. 18 లీటర్ల సారా బాటిళ్లు ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇకపై ఎవరైనా సారా తయారుచేసిన సారా విక్రయించిన కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే జైల్లో కూడా పంపుతామని వారు తెలిపారు. గ్రామాల్లో ఉండే యూత్ ,మహిళలు సారా అరికట్టేందుకు తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న మత్స్యకారుల పండుగలు

తెలకపల్లి : మండల కేంద్రంలో మత్స్యకారుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ వేడుకలు మూడొరోజు ఎల్లమ్మ వేషాధారణతో మండల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు మహిళలు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వైద్య శిబిరం విజయవంతం..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో సోమవారం ఉప్పల చారటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. డాక్టర్ ఉప్పల అఖిల్ ఆధ్వర్యంలో 246 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ సందర్భ ంగా డాక్టర్ అఖిల్ మాట్లాడుతూ.. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో అహర్నిశలు పేద ప్రజలకు సహాయ సహకారాలు చేసేందుకు ముందు వరుసలో ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య,మాజి సర్పంచ్ యాదయ్య , అంతయ్య, సింగల్ విండో డైరెక్టర్ రాఘ వేందర్ రెడ్డి ,మాజి డైరెక్టర్ శ్రీశైలం , నాయకులు రాఘవేందర్, పడకంటి వెంకటేష్, శ్రీను , జయరామ్ , ఆంజనేయులు, ఐలేను , జగదీశ్, సతీష్ ,రాజు నాయక్ , విజేందర్, పవర్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావటం అభినందనీయం

నవతెలంగాణ - కందనూలు

నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావటం అభినందనీయమని మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ సినిమా గురించి మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల ఈ విధంగా మాట్లాడారు భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపిన తెలుగుజాతి తెలుగు పాటకు ప్రపంచ స్థాయి ఆస్కార్ అవార్డు దక్కటం మనకెంతో గర్వకారణం సాధించినందుకు రాజమౌళి కిర్వాణి ఎన్టీఆర్ రామ్ చరణ్ తో పాటు మూవీ టీంకు అభినందనలు తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమకు పండుగ రోజు శ్రమకు తగ్గ ఫలితం వచ్చింది. నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు భారతీయ సినీ చరిత్రలో అపూర్వ ఘట్టమని అన్నారు తెలుగుజాతి తో పాటు దేశం మొత్తం గర్వించదగ్గ విజయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ సహాయక కార్యదర్శి బాలకృష్ణ ,జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి జాఫర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాము, జిల్లా మాజీ కార్యవర్గ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన బైరపాగరాజు ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులకు పకృతి వ్యవసాయ పద్ధతులను వివరించారు. గ్రామంలో ఉన్న రైతు బైరపాగా రాజు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని వ్యవసాయ విద్యార్థులు సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు వాటి వల్ల కలిగే లాభాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు దేశి విత్తనాల ప్రాముఖ్యత వరిలో రకాలు నవారా, బర్మా బ్లాక్, సిద్ధసన్న మణిపూర్ బ్లాక్ రైస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష వ్యవసాయ విద్యార్థులు నీరజ ,జ్యోతి ,లావణ్య ,ప్రపూర్ణ నవ్య ,సిరివెన్నెల వున్నారు.

15 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు : కలెక్టర్



నవతెలంగాణ- కందనూలు

మార్చి15 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సన్నద్ధత పై తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ జిల్లా ఎస్పీ కె. మనోహర్ తో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 13303 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందులో 7112 విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు రాయనుండగా 6191 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 31 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలియజేసారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటకు వరకు నిర్వహిస్తున్నందున విద్యార్థులు. ఉదయం 8.30 వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్‌టిసి. బస్సులు నడిపేవిధంగా డిఎం ఆర్టీటీసీని ఆదేశించారు. గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం, మధ్యాహ్నం పరీక్ష పూర్తి అయిన వెంటనే తిరిగి గ్రామాలకు చేరవేసే విధంగా రూట్ వారిగా అన్ని పరీక్ష కేంద్రాలకు బస్సులు నడపాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 08540-230201 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో నిరంతర విద్యుత్ సౌకర్యం, సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైన విద్యార్థులకు హాల్ టికెట్ డౌన్లోడ్ విషయంలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ కె. మనోహర్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకుంటే నిరువధిక సమ్మెకు సిద్ధం

- నాలుగు నెలల పెండింగ్ వేతనాలు కార్మికులకు ఇవ్వాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవ తెలంగాణ- కందనూలు

నాలుగు నెలల పెండింగ్ వేతనాలు కార్మికులకు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ దగ్గర గ్రామపంచాయతీ కార్మికులు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ బ్లౌజులు. బట్టలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు.ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు. జిల్లా నాయకులు బాలసామి చిట్టెమ్మ ,సుబ్బయ్య,మహిపాల్ ,మల్లేష్ అంజి వేమయ్య శ్రీనివాస్ ,రాములు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల బతుకులు బాగుపడతాయి : నాగం



తిమ్మాజిపేట : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదల బతుకులు బాగుపడతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని గొరిట గ్రామంలో సోమవారం జిల్లా మండల నాయకులతో కలిసి హత్ సే హాత్ జోడో యాత్ర లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి పదేళ్ల కావస్తున్న ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు లక్షల డబుల్ బెడ్ రూములు నిర్మిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఇంతవరకు ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిందో చెప్పాలని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేసిందని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో ఎలాంటి ఆపదలు వచ్చినా మండల జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సరైన వాహన సౌకర్యం లేని సమయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 108 అంబులెన్సును ప్రవేశపెట్టారని ఆస్పత్రిలో చేరిన పేదలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి అమలు చేశాడన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులు చదివేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులకు వైయస్ ఆర్ హయాంలోనే ఫీజు రియంబర్స్మెంట్ వచ్చిందన్నారు. ఇప్పటికీ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో భూస్వాముల నుంచి భూములు తీసుకొని పేదలకు పంచి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని 5 లక్షల రూపాయలతో పక్కా ఇల్లు నిర్మిస్తామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. హత్ సే హత్ జోడయాత్రలో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుం టామన్నారు. అంతకుముందు ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించగా అంబేద్కర్ విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి నాగం శశిధర్ రెడ్డి పూలమాలలు వేశారు. మండల నాయకులు స్థానిక కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగం శశిధర్ రెడ్డి, తెలకపల్లి జెడ్పిటిసి సుమిత్ర, జిల్లా కార్యదర్శి అర్థం రవి, పిసిసి సభ్యులు బాలగౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరామరెడ్డి మాజీ అధ్యక్షుడు ఉస్మాన్ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్ ఎంపీటీసీ తిరుపతయ్య నాయకులు నాగసాయిలు సహదేవ్ దామోదర్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు నిరంజన్ బుచ్చిరెడ్డి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 మంగళవారం 14 మార్చి 2023

వ్యక్తి పై కేసు నమోదు

ధరూర్ : గద్వాల పట్టణంలోని ఓ వైన్ షాప్ వద్ద ఆదివారం రాత్రి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై సోషల్ మీడియాలో వార్త చక్కర్లు కొట్టింది. స్పందించిన గద్వాల్ అబ్కారీ పోలీసులు దర్యాప్తు చేపట్టి, మద్యం విక్రయించిన వ్యక్తిని ధరూర్ మండలం ఉప్పేరు గ్రామానికి చెందిన కురుమూర్తి గౌడ్‌గా గుర్తించారు. సోమవారం ఆయనపై కేసు నమోదు చేసినట్లు అబ్కారీ సీఐ గోపాల్ తెలిపారు.

పోలీస్ ప్రజావాణి కి నాలుగు ఫిర్యాదులు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పేట జిల్లా వివిధ గ్రామాల నుంచి నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ లకు చట్ట ప్రకారంగా పరిశీలించి పెండింగ్లో ఉంచరాదని సూచించారు. భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని బాధితులకు తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 నంబర్లకు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించి ప్రజలకు సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు.



ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

ధరూర్ : జిల్లా లో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 13 పరీక్షా కేంద్రాల ద్వారా 4151 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 5077 మంది రెండో సంవత్సరం విద్యార్థులు, మొత్తం 9228 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుకు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష సమయాలకు అనుగుణంగా అన్ని రూట్లలో విద్యార్థులు సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పరీక్ష కు అరగంట ముందే విద్యార్థులు సెంటర్ కు చేరుకునేల బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 7 గంట ల నుంచి మధ్యహ్నం 2 గంట వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో తప్పనిసరిగా తాగునీరు, వెలుతురు , ఫ్యాన్స్ , సరిపడా ఫర్నిచర్, మెడికల్ సిబంది ఉండేలా పూర్తి ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోగల అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా, వాటిని పరిష్కరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్: 7989170668 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు అందరు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయ రాజు , జిల్లా పౌర సంబందాల అధికారి చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

నారాయణపేట టౌన్ : మహబూబ్ నగర్ - హైదరాబాద్ - రంగారెడ్డి నియోజకవర్గపు పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డి గెలుపు ఖాయమని జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో ఉపాధ్యాయుల శ్రేయస్సుకై ఆయా ప్రభుత్వాలతో పీఆర్టీయూటీఎస్ సంఘటితమై అవసరమైనప్పుడు తిరగబడి పోరాడి చాలా జీవోలను సాధించిన చరిత్ర పీఆర్టీయూటీఎస్‌దే అని అన్నారు. గుర్రం చెన్నకేశవ రెడ్డిని ఈసారి గెలిపిస్తే 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని , సీపీఎస్ రద్దు, పండిత్, పీఈటీ అప్గ్రేడేషన్ తప్పకుండా చేస్తామని తెలిపారు.

సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ

వెల్దండ : కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో రాచూర్ గ్రామానికి మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ కొంగల్ల జయమ్మ పర్వతాలు , ఎంపీటీసీ గుత్తి వెంకటయ్యలు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహరం తో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కన్నారు.. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పడకంటి వెంకటేష్ , కృష్ణయ్య, యాదయ, కృష్ణయ్య, రాఘవేందర్ బాలకృష్ణ, సుధీర్, జగదీష్, ఐలెన్ ,రవి ,రామకృష్ణ,సతీష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మిల లిఫ్ట్ ద్వారా త్వరలో నీళ్లు విడుదల

- అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్రహం



ఉండవల్లి : తుమ్మెద లెఫ్ట్ ద్వారా ఆర్డీఎస్ కాల్వకు సాగు నీళ్ల త్వరలో విడుదల చేస్తామని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. సోమవారం కర్నూల్ లోని జిల్లా ఇరిగేషన్ శేఖర్ రెడ్డితో సమావేశమై కేసికినాలు నీటి తగ్గించుకొని సుంకేసుల బ్యారేజ్ నీటి సామర్థ్యాన్ని కొనసాగించగలిగితే అల్లంపూర్ నియోజకవర్గం రైతాంగాన్ని కాపాడిన వాళ్లవుతారని ఎమ్మెల్యేకు విన్నవించారు. కర్నూలు జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ స్పందించి నేటి నుంచి నీటి వాటాన్ని తగ్గించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్డీఏ సీఈతో ఫోన్లో మాట్లాడి తుమ్ముల లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు 400 క్యూసెక్కుల ఇండెంట్ పెట్టడం జరిగిందని, అలాగే పీజేపీ ఎస్ఈతో మాట్లాడుతూ తుమ్మిల లింకు ద్వారా హార్డీఎస్ కెనాల్‌కు ఈరోజు నుంచి 152 క్యూసెక్కుల నీరు విడుదలవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాగునీటి విషయాన్ని ప్రత్యేక చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు అధికారులతోటి ఆర్డీఎస్ అధికారులతో మాట్లాడి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి , జెడ్పీటీసీ రాజు , స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు , కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజచెర్రి పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కలెక్టర్‌గా విక్రమ్ సింహ, డీఈఓ గా జాన్, ఎంఈఓగా అఖిల్ తేజ, హెచ్ఎంగా కీర్తన,సర్పంచ్ గా దేబోర లు ఒకరోజు పరిపాలనా అధికారులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రేవతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగలు పొంది.. పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయ బృందంతో కలిసి బహుమతులను ప్రదానం చేశారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషోర్ చంద్ర,నీలవతి విద్యార్థులు పాల్గొన్నారు..

హనుమాన్ దేవాలయానికి భూమిపూజ

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంలోని చంద్రబండ తండాలో నూతనంగా నిర్మించే ఆంజనేయస్వామి దేవాలయానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామ్ లాల్ నాయక్ ,కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ,కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి ,రామచంద్రయ్య, ఆంజనేయులు ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ ,టిఆర్ఎస్ నాయకులు రాజు, చంద్రయ్య ,బోల్లే జగన్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ- ధరూర్

ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి జిల్లాల కలెక్టర్ లకు సూచించారు.సోమవారం హైదరాబాద్ నుంచి ఇంటర్ బోర్డు అధికారులతో కలిసి ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాటా డుతూ వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి కేంద్రంలోనూ ఆరోగ్య సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రాథమిక చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారంతోపాటు, పరీక్షల పట్ల విద్యార్థులలో నెలకొని ఉన్న ఆందోళనను దూరం చేసేలా కౌన్సిలింగ్ అందించేందుకు వీలుగా వైద్యారోగ్యశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన టెలీ మానస్ - 14416ను వినియోగించుకోవచ్చని సూచించారు. పరీక్ష సమయాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం కల్పించకూడదన్నారు. ప్రతి కేంద్రంలోను తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, ఇతర కనీస సదుపాయాలూ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లను నేరుగా వెబ్-సైట్ ద్వారా కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. %http://tsbie.cgg.gov.in% సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు పొందవచ్చని సూచించారు. నేరుగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకుగాను ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు : 040-24601010, 24655027 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా విద్యార్థులు కంట్రోల్ రూమ్ ను సంప్రదించవచ్చని మంత్రి సూచించారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 13 పరీక్షా కేంద్రాల ద్వారా 4151 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 5077 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, 6 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులకు కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి అవసరమైన సూచనలు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తుకు ఆదేశించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలోనూ ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, పరీక్ష సమయాలకు అనుగుణంగా అన్ని రూట్లలో విద్యార్థులు సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడిపేలా ఆర్టీసీ అధికారులకు సూచనలు చేశామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాల మధ్యన ప్రశ్న పత్రాల బండిల్స్ తెరిచేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం తలెత్తకుండా ట్రాన్స్ కో అధికారులు చర్యలు చేపట్టారని వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా ఇన్విజిలేటర్ లతో పాటు ఒకటి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు, ఒకటి సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నామని వివరించారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలోగల అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్నా, వాటిని పరిష్కరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా రాష్ట్ర స్థాయిలో 040-24601010,-040-24655027 జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్: 7989170668 ఏర్పాటు చేశామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా ఎస్ పి సృజన, జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ చౌహాన్,ఆర్ డి ఓ రాములు , జిల్లా ఇంటర్మీడియట్ అధికారిహృదయరాజు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇర్షాద్ , విద్యుత్ శాఖ అధికారి, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

నారాయణపేట టౌన్ : మార్చి 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల సన్నద్ధంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు లోని వీడియో కాన్ఫరెన్స్‌లో పేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పేట జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 8,554 మంది విద్యార్థులు హాజరగుచున్నట్లు తెలిపారు. అందులో 4647 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. 3,907 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సూచించారు. పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా ఆర్టీసీ డీఎం కు ఆదేశించినట్లు తెలిపారు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం మధ్యాహ్నం పరీక్ష పూర్తి అయిన వెంటనే తిరిగి వారి గ్రామాలకు చేరే విధంగా రూట్ వారీగా అన్ని పరీక్షా కేంద్రాలకు బస్సులు నడపాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో నీటి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో నిరంతరం విద్యుత్ సౌకర్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లోజిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డీఎంహెచ్వో డాక్టర్ రామ్ మోహన్ రావు, నోడల్ అధికారి, ఆర్టీసీ డీఎం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



ధరూర్ : మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జనిగాయని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ తనిఖీ చేశారు . జిల్లా లోని ఎంఏఎల్ డీ కళాశాల, ఇటిక్యాల జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో పోలింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల ఐ డీ కార్డు లేదా ఆదార్ కార్డు తప్పక చెక్ చేయాలని, పిల్లింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 11 పోలింగ్ కేంద్రాలలో 877 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ధరూర్ జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో తనిఖీ చేసి పోలింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు .

నారాయణ పేట టౌన్ : మహబూబ్ నగర్, రంగారెడ్డి ,హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ హైస్కూల్లో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల పనితీరును అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. జిల్లాలోని 664 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 618 మంది ఓటర్లు 93.9.2% పోలింగ్ జరిగినట్లు తెలియజేశారు. పురుషులు 392, మహిళలు 226 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అత్యధికంగా కోస్గి పోలింగ్ కేంద్రంలో 97.67 ఓటు శాతం నమోదు కాగా అత్యల్పంగా మరికల్ పోలింగ్ స్టేషన్లో 8.68 శాతం నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల దగ్గర సీసీ కెమెరాల ద్వారా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభం అయ్యాయా లేదా అని పరిశీలించి అనంతరం పోలింగ్ కేంద్రాలలో అదనపు కలెక్టర్ పర్యటించారు. ఓటింగ్ ప్రక్రియ సజీవుగా పూర్తయినందున బ్యాలెట్ బాక్స్ లను ఎస్కార్ట్ సాయంతో హైదరాబాద్ లోని రిసెప్షన్ సెంటర్కు భద్రంగా చేరవేసేందుకు పకడ్బందీగ ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

మరికల్ : మండల కేంద్రంలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ మరికల్ పోలింగ్ స్టేషన్లో 88.68 శాతం నమోదైంది. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభమయ్యాయా లేదా అని పరిశీలించిన అదనపు కలెక్టర్ అనంతరం జిల్లా లోని పోలింగ్ కేంద్రలలో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీ లించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి అయినందున బ్యాలెట్ బాక్సులను ఎస్కార్ట్ సహాయంతో హైదరాబాద్ లోని రిసెప్షన్ సెంటరుకు భద్రంగా చేరవేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ హైస్కూల్లో సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రం నంబర్ 47 ను పేటా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పోలింగ్ మూగిసేవరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఎస్పీతోపాటు సీఐ రవిబాబు, ఎస్ఐ లు సురేష్ ,శ్రీనివాసరావు, సురేష్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



అలంపూర్ : అలంపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 44 పోలింగ్ కేంద్రం నందు సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం పోలింగ్ కేంద్రం పరిధిలో 60 ఓట్లు ఉన్నాయి. ఇందులో 58 ఓట్లు నమోదు అయ్యాయి. 2 ఓట్లు నమోదు కానట్లు సెక్టోరియల్ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్ర ఆవరణలో హెల్త్ శిబిరంను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రొసీటింగ్ అధికారి ఉమర్, ఏపీవో చంద్రశేఖర్, ఓపిఓ ధీరజ్, శివతేజ, ఆర్ఐ మద్దిలేటి విధులు నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తిప్పన్న అలంపూర్ యుటిఎఫ్ నాయకులతో మాట్లాడి ఓటింగ్ నమోదుకు సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ సహాయ కేంద్రంలో యుటిఎఫ్ నాయకులు రమేష్, జి.నాగరాజు, వెంకటేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



ఉండవల్లి : ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగింది. మండలంలోని మొత్తం 29 ఓట్లు గాను నూరు శాతం పోలైనట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు. పోలింగ్ కేంద్రం బయట 144 సెక్షన్ విధించి ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకుంది.



ఘనంగా కవిత పుట్టినరోజు సంబురాలు

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ.. నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని , ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో అత్యున్నతస్థాయి రాజకీయంలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, గీత, నాగ లత, అలియా బేగం అరుణ, శ్వేత, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, కృష్ణ, నరహరి గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కె.టి దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ధరూర్ మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, ఆలయ కమిటీ డైరెక్టర్ మాధవి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,



నాగులు యాదవ్, రామాంజనేయులు, ప్రభాకర్ గౌడ్, రామకృష్ణ శెట్టి, జనార్దన్ రెడ్డి, భగీరథ వంశీ, రిజ్వాన్, రంజిత్, కురుమన్న, మోబిన్ , అన్వర్, పరుశు రాముడు, కృష్ణ,వీరేష్, శ్రీనివాస్, రాజు, మహిళలు నాయకురాలు రాధ మధుమతి, గద్వాల మండలం పార్టీ అధ్యక్షుడు వేణు, గట్టు మండల యూత్ ప్రధాన కార్యదర్శి గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు

మాణిక్‌రెడ్డి గెలుపు ఖాయం: యూటీఎఫ్

నారాయణ పేట టౌన్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బలపరిచిన మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గపు యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డి గెలుపు ఖాయమని నారాయణపేట జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు శివరాములు జిల్లా నాయకులు బాలాజీ, భీమయ్య లు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ గ్రౌండ్ హైస్కూల్లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలలో యూటీఎఫ్ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు. జిల్లాలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వెంకట్రామా రెడ్డి, బలరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వెంకటయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప జాతరోత్సవాలు



ఊట్కూర్ : మండలంలోని మల్లేపల్లి గ్రామంలో బీరప్ప బండారు జాతర ఘనంగా కొనసాగుతుంది. ఈ జాతర ఉత్సవాలు ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. వందలాది మంది భక్తులు ఈ జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు . బీరప్ప గుడి దగ్గర భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ఏర్పాటు చేయడం , విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా తగిన జాగర్తలు తీసుకోవడం జరిగిందని స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు కథలప్ప ,మాసప్ప ,వెంకటేష్, ఐలప్ప, రామలింగప్ప ,దేవప్ప బాలలింగప్ప, వనప్ప , పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రీ స్కూల్ మేళా

ఊట్కూర్ : మండలంలోని ఎర్గడ్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ లో సోమవారం ఐసీడీఎస్ ప్రథ0 సంయుక్తంగా ఫ్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లికార్జున్ , ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత ప్ర థం సూపర్వైజర్ వైష్ణవి, అంగన్వాడీ టీచర్స్ సావిత్రి , వరలక్ష్మి , పద్మావతితో పాటు పిల్లల తల్లిదండ్రులు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మురుడేశ్వర దేవాలయాన్ని దర్శించుకున్న యువకులు



ధరూర్ : కేటీ దొడ్డి :కర్ణాటక రాష్ట్రం లోని ఉత్తర కన్నడ జిల్లా లోని భట్కల్ తాలుకా లోని మురుడేశ్వర ఒక పట్టణం. ఈ పట్టణం శివుని పుణ్యక్షేత్రం. పుణ్యక్షేత్రంను జోగులాంబ గద్వాల జిల్లా, కేటీ దొడ్డి మండలం చింతలకుంట గ్రామ యూవకులు సోమవారం ముడేశ్వర దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ విగ్రహంలో మరో ప్రత్యేకత ఏమనగా సూర్యరశ్మి పడినప్పుడు ఈ విగ్రహం మెరుస్తుంది అని యూవకులు తెలిపారు.ఈ విగ్రహానికి బంగారు పూత పూశారు. ఇక్కడి రాజగోపురం 20 అంతస్తులతో ఉంటుంది. ఆలయంలోకి ప్రవేశించే ద్వారానికి ఇరువైపులా రెండు ఏనుగు విగ్రహాలు ఉంటాయి అని గ్రామ యూవత తెలిపారు.

పార్కులో మొక్కల పరిశీలన



ధరూర్ : గద్వాల పట్టణ పరిధిలోని చెన్నకేశవ సంగాల పార్కులోని మొక్కలను తదితర సమస్యలను మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ పరిశీలించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పార్క్ పరిసరాల ప్రాంతంలోని మొక్కలకు ఉదయం, సాయకాలం నీరు పారించాలన్నారు. పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఎండిన మొక్కల తోలగించి వాటి స్థానంలో వేరే మొక్కలు నాటాలన్నారు. డ్రిప్పు ద్వారా మొక్కలకు నీరు అందేవిదంగా పైపు లైన్ మార్మతులను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమన్నారాయణ బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ శెట్టి , వడ్డేకృష్ణ , రిజ్వాన్ , మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.